# సాతాను యొక్క దొంగ అపొస్తలులు

## (Satan's False Apostles)

### ఉపోద్ఘాతం

కొరింథీ పత్రికలను చదవడానికి మనల్ని సిద్ధపరుచుటకై 1వ భాగంలో ఉన్న పాఠాలు రూపొందింపబడ్డాయి. పత్రికలను మరియు ఇతర బైబిలు సాహిత్యాన్ని మనం చదవడం నేర్చుకున్నప్పుడు, దైవిక నేర్పు అనే ఆధారపడు స్థాయి నుండి అభ్యాసం మరియు గ్రహించడం అనే మరింత స్వతంత్రమైన స్థాయికి వెళతాము. క్రైస్తవులు శిష్యులు. మనం ఎల్లప్పుడూ నేర్చుకుంటున్నాము; అయిననూ, హెబ్రీ పత్రికలో క్రైస్తవులకు చెప్పబడినట్లుగా, మనం ప్రాథమిక సిద్ధాంతాల నుండి నేర్చు కోవడంలో క్రొత్త ఆత్మీయ స్థానాలకు వెళ్లాల్సిన అవసరమున్నది (హెబ్రీ. 5:11-6:3). ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా మేలేమిటో కీడేమిటో తప్పక వివేచించాలి.

ఇది ప్రాముఖ్యమైనది, ఎందుకంటే ఏది మంచి ఏది చెడు అని మనం నమ్ముతామో దాని ఆధారంగా మన "స్వభావము"పై మన మనస్సాక్షి మరియు మన మనస్సు తీర్పు తీరుస్తాయి (రోమా 2:14, 15). బలహీనమైన మనస్సాక్షిగల వ్యక్తిగా ఉండాలని మనం కోరుకోము (1 కొరింథీ. 8:9, 10). దేవుని వాక్యం వినుట వలన విశ్వాసము కలుగుచుండగా మన బైబిలు అభ్యాసంలో స్వతంత్రులమగునట్లు క్రైస్తవులమైన మనమందరం గురిని కలిగియుండాలి (రోమా 10:17). మనం విధేయతతో (passive) నేర్చుకునే వారుగానే మిగిలిపోకూడదు, మొదట్లో మనం అలాగే నేర్చుకోవడం ప్రారంభించినప్పటికినీ ఇదే స్థాయిలో మనం మిగిలిపోకూడదు (1 కొరింథీ. 2:4, 5; 4:14, 15). మరొక వ్యక్తి యొక్క బైబిలు వ్యాఖ్యాన నైపుణ్యాలపై (అంటే నన్ను కూడా కలుపుకొని) ఆధారపడి మన ఆత్మల రక్షణకు మనం హాని చేసుకోలేము అని తెలుసుకోవడానికి క్రైస్తవ మత ప్రపంచాన్ని ఒక్కసారి చూస్తే సరిపోతుంది.

మన బైబిలు అభ్యాసాలలో స్వతంత్రులమైయుండటానికి, చారిత్రాత్మక మరియు సాహిత్య పరమైన విశ్లేషణలను చేయడం కొరకై మనం సమయాన్ని కష్టాన్ని ఖర్చు చేయవలసి ఉంటుంది. చారిత్రాత్మక విశ్లేషణ అంటే పత్రిక స్వీకరించబడిన చోట ఏమి జరుగు తుందో గ్రహించడానికి ప్రయత్నించడమే. పరిస్థితికి తగ్గట్లుగా గ్రంథకర్త ఏం చెప్పాడో గ్రహించడానికి ప్రయత్నించడం సాహిత్యపరమైన విశ్లేషణ కాగా, సమస్యకు గ్రంథకర్త ఇచ్చిన పరిష్కారాన్ని అర్థం చేసుకునే నిమిత్తం మొదటి అడుగును సరిగా వేయాల్సిన అవసరమున్నది. పౌలు తెలియజేసినట్లుగా కొరింథులో నున్న సంఘము విభజన సమస్యతో బాధపడుతుందని మనం తెలుసుకోవాల్సి ఉంది (1 కొరింథీ. 1:10-12). అయితే "ఏక మనస్సుతో ఏక తాత్పర్యముతో వారు సన్నద్ధులై" లేరని తెలుసుకోవడం సరిపోదు. ఎందుకని అలా జరిగిందో మనం తెలుసుకోవాలి. తర్వాత మరలా ఆ విషయాలన్నిటిని వెనక్కి పెట్టడానికి పౌలు ప్రయత్నిస్తున్నట్లుగా అతడేమి చెప్తున్నాడో మనం వినడానికి కోరుకుందాము.

అతడు పరిశుద్ధాత్మ సహకారంతో యేసుతో పాటు సంఘాన్ని నిర్మించే జతపని వానిగా ఒక సంవత్సరంన్నర కాలం కష్టపడి పని చేసాడు. వారు దానిని నిర్మించారు గనుక పరిశుద్ధాత్ముని చేత దేవుడు నివసించే ఒక మందిరం కొరింథులో ఉండగలిగింది (1 కొరింథీ. 3:16, 17). ఎఫెసులో పౌలు ప్రకటిస్తూ బోధిస్తున్న చోటికి క్లోయె ఇంటివారిలో నుండి కొంత మంది వచ్చి కొరింథులో ఉన్న దేవుని సంఘము విభజింప బడుతుందని అతనికి తెలియజేసారు. యేసుకు మరియు పౌలుకు దీని అర్థమేమిటంటే కొరింథులో ఉన్న దేవుని ఆలయం అపాయములో ఉందని. పౌలు అన్ని పరిస్థితులలో జాగ్రత్తగా పని చేసే యేసు యొక్క అపొస్తలుడైయుండెను. అతడు ఏ మాత్రం విఫలం కాకూడదు. సంగతులను మామూలు స్థితికి తేవడానికి పౌలు యొక్క మొదటి ప్రయత్నం, వరుస పత్రికలను వ్రాయడమే. ఈ విభజన ఎందుకు జరిగిందో అనే దానిని గూర్చి మనం ఊహించవలసి ఉంది. అప్పుడు మాత్రమే మనం కొరింథీ పత్రికలను సరిగా గ్రహించడానికి నిరీక్షించగలము.

అవును, మనం చారిత్రాత్మక విశ్లేషణ చేయాలని కోరుకొనకపోయినట్లయితే, మనం అనేక వేదాంత బోధలను మరియు నైతిక బోధలను నేర్చుకోగలము. అయిననూ, "ఈ సమస్యకు అతడు చెప్పినదానిలో" వేదాంతమును గూర్చి, నైతికతను గూర్చి మరియు క్రైస్తవ సాధకమును గూర్చి బైబిలు విద్యార్థులు ఏమి తెలుసుకోవాల్సి వుందో అదంతయు పౌలు పొందుపర్చాడు. గ్రంథకర్త పరిష్కరించాలని ప్రయత్నిస్తున్న సమస్య వెనుక ఉన్న కారణాన్ని గూర్చి మనం సరిగా ఊహించనంత వరకు పైన చెప్పబడిన ఆ మూడు తత్వాలను మనం అర్థం చేసుకున్నామని ఏ మాత్రం చెప్పలేము. వేదాంతాన్ని, క్రైస్తవ నైతికతలను మరియు సాధకములను క్రైస్తవులు అర్థం చేసుకుని వాటియందు విశ్వాసముంచాల్సిన అవసరమున్నది. మన బైబిలు అధ్యాయనం నుండి మనం పొందేది ఇదే. ఈ మూడింటిని దేవుడు పత్రికలలోను, కథలలోను మరియు ఇతర రకాల బైబిలు సాహిత్యంలోను పొందు పరచియుండగా, కేవలం మన క్రమశిక్షణాయుతమైన అధ్యయనం ద్వారానే వాటిని మనం పొందగలము. "నిజ జీవిత" సందర్భాలలో అతి ప్రాముఖ్యమైన ఈ మూడు ఆత్మీయ ఆశీర్వాదాలను గూర్చి మనమేమి తెలుసుకోవాలో వాటిని దేవుడు పొందు పరచాడు (2 తిమోతి 3:16, 17).

క్రైస్తవ మత ప్రపంచము "మనుష్య జ్ఞానం" వలన విభజింపబడింది. క్రీస్తు నందున్న దేవుని జ్ఞానాన్ని మనం అర్థం చేసుకొన్నప్పుడు మనం **"ఏక మనస్సు మరియు ఏక హృదయం"**గల వారముగా ఉంటాము (1 కొరింథీ. 1:10, 20, 21). పౌలు కొరింథీయులకు వ్రాసిన పత్రికలలో

అతడు పరిష్కరించడానికి కృషి చేసిన ఆ పరిస్థితే ఈ రోజు మన ప్రస్తుత ప్రపంచ సమస్యగా కూడా ఉన్నది. స్పష్టంగా, ఆ సమస్య ఇంకా పోలేదు. కొరింథీ పత్రికలను క్రైస్తవులు అర్థం చేసు కోవడానికి ఇదొక కారణం. విభజింపబడిన సంఘాల కొరకై పౌలు ఇచ్చే పరిష్కారాన్ని మనం అంగీకరిస్తాము, ఎందుకంటే అతడు పరిశుద్ధాత్మ చేత నడిపించబడ్డాడు (1 కొరింథీ. 2:10-13). దేవుని జ్ఞానము ఎల్లప్పుడూ మనుష్య జ్ఞానముపై అగ్రగామిగా ఉంటుంది. క్రైస్తవులు కొన్ని బైబిలు ఆలోచనలను నేర్చుకొని పొందిన జ్ఞానాన్ని గూర్చి అతిశయ పడటం ప్రారంభించి నప్పుడు మనుష్య జ్ఞానాన్ని ఉపయోగిస్తున్నట్లు స్పష్టంగా కనబడుతుంది. "జ్ఞానము ఉప్పొంగజేయును గాని ప్రేమ క్షేమాభివృద్ధి కలుగచేయును" (1 కొరింథీ. 8:1). ఈ పత్రికల సారాంశమిదే.

సాతాను మరియు తమ జ్ఞానమును గూర్చి **"అతిశయ"**పడు ప్రజలు అతిశయపడటం మానరు గనుక సంఘాలలో విభజన ఎన్నడూ ఆగదు. వ్యక్తిగతంగా క్రైస్తవులు మత విభజనను తొలగించడానికున్న ఏకైక మార్గమేమిటంటే స్వతంత్రంగా బైబిలును చదవడమే. ఒక పత్రికను చదవడానికి కనీసం నాలుగు సూక్ష్మమైన సూత్రాలున్నాయి: మనం చారిత్రాత్మక మరియు సాహిత్యపరమైన మంచి విశ్లేషణ చేయాల్సిన అవసరమున్నది; మనం గ్రంథకర్త ఆలోచనా సరళిని వెంబడించాలి; కొరింథులో దేవుని సంఘము కొరకై పౌలు పునాది వేసిన సమయంలో అక్కడున్న గ్రహీతలకు అతని చేత ఏమి చెప్పబడిందో దానిని మనం తప్పక తెలుసుకోవాలి (1 కొరింథీ. 3:10).

మృతుల పునరుత్థానమును గూర్చి కొరింథీయులు తప్పుగా అర్థం చేసు కున్నటువంటి కొన్ని సిద్ధాంతాలను అతడు వివరించాడు. అతడు ఊరకనే ప్రస్తావించిన ఇతర సిద్ధాంతాలను మనం తెలుసుకోవాలి. చాలా సందర్భాలలో పౌలు తాను చెప్పబోయే సిద్ధాంతం, గ్రహీతలకు అప్పటికే తెలుసని అతడు భావించిన తర్వాతే దానిని ప్రస్తావించాడు; ప్రతిఫలంగా, అతడు తన పత్రికలో వేదాంతాన్ని (theology) గాని, నైతికతను (ethic) గాని సాధకమును (practice) గాని వివరించ లేదు. ఉదాహరణకు, "మీరు దేవుని ఆలయమైయున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించు చున్నాడనియు మీరెరుగరా?" అని పౌలు అడిగినప్పుడు కొరింథీ క్రైస్తవులకు తెలిసిన దానిని అతడు ఏమని భావించాడో ఒకవేళ పాఠకుడు గ్రహించకపోతే, అతడు లేదా ఆమె తమ యింటి దగ్గర (home work) పని చేయాల్సి ఉంది (1 కొరింథీ. 3:16). గ్రహీతలకు తెలిసిన వాటిని "అర్థం చేసుకోవడానికి" వారు ఇతర లేఖనాలను అధ్యయనం చేయాలి.

ఎందుకంటే కథానాయకుడ్ని గుర్తించి అతని పక్షంగా ఉన్న వారెవరో మనం గుర్తించడానికి కథకు ఉండే లక్షణాలు కొరింథీ పత్రికలకు కూడా ఉన్నాయి. అలాగే మనం విరోధి (antagonist) ని గుర్తించి, కథానాయకుని శిష్యులను "కాలుజారి పడునట్లు" చేయుటకు విరోధి వాడుకునే ప్రజలను గుర్తించాలి. **ఈ పాఠం యొక్క ఉద్దేశమిదే.**



## పాఠం

ఈ పత్రికల కథా మూలంలో సాతాను పక్షపు వారెవరో మరియు ప్రభువు పక్షపు వారెవరో మనం దృఢపరచునట్లు సహాయం చేయడానికి "సాంకేతిక పదము" అని పిలువబడే దానిని అపొస్తలుడైన పౌలు వాడాడు. ఆ పదమే "అతిశయపడుట." దీనికి గ్రీకు పదము "కవుకావోమై" (kauchaomai). ఇది మహిమ లేక మహిమపరచ బడుట అని కూడా తర్జుమా చేయబడింది. పౌలు వాదించుటకు ఆ పదము శక్తివంతమైన సాధనంగా మారే వరకు అతడు ఈ పదాన్ని పదే పదే ఎలా ఉపయో గించెనో గమనించండి. ఆ పదము సాధారణ వాడుక కంటే ఎక్కువ ప్రాముఖ్యతగలదిగా మారింది. కొరింథులో ఉన్న యూదా వ్యతిరేకతను బట్టి పౌలు యిర్మీయా నుండి ఈ పదాన్ని తీసుకొనియుండవచ్చు. వ్యతిరేకులైన యూదులు మనకు అపొ. కార్య. 18:5-17లో పరిచయం చేయబడ్డారు. "పౌలును ఎదురాడి దూషించిన ఈ యూదులు" కొరింథీ సంఘాన్ని "విభజించి గెలవడానికి" తెర వెనుక ఉండి పనిచేస్తున్న సాతాను యొక్క దొంగ అపొస్తలులలో కొందరైయుంటారు. యిర్మీయా ప్రవక్త నుండి పౌలు చెప్పిన మాట తమ చెవుల కోసమేనని యూదులు గ్రహించి ఉంటారు.

> *యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు -జ్ఞాని తన జ్ఞానమును బట్టియు శూరుడు తన శౌర్యమును బట్టియు అతిశయింపకూడదు, ఐశ్వర్యవంతుడు తన ఐశ్వర్యమును బట్టి అతిశయింపకూడదు. అతిశయించువాడు దేనిని బట్టి అతిశయింపవలెననగా, భూమి మీద కృప చూపుచు నీతి న్యాయములు జరిగించుచున్న యెహోవాను నేనేయని గ్రహించి నన్ను పరిశీలనగా తెలిసికొనుటను బట్టియే అతిశయింపవలెను; అట్టి వాటిలో నేనానందించువాడనని యెహోవా సెలవిచ్చుచున్నాడు.*
>
> *యిర్మీయా 9:23, 24.*

1 కొరింథీ పత్రిక యొక్క నిర్మాణంలోనికి పౌలు వెళ్లిన వెంటనే సంఘము విడి పోతుందనే విషయం తనకు తెలిసిందని వారు గ్రహించునట్లు చేసాడు. ఇది తప్పక పరిష్కరించబడాల్సిన సమస్య అని అతనికి తెలుసు. అసాధారణమైన బోధకులు మరియు నాయకులుగా తెలియబడిన వారి చుట్టూ వారు విభజింపబడుతున్నారు. కొరింథులో పేతురు బోధించినట్లు ఎక్కడా నమోదు కాలేదు, కాని అతని పేరు తెలిసియుండవచ్చు. అపొల్లో పౌలుతో పాటు కొరింథుకు వెళ్ళాడు. అతడు బహుచక్కగా ఆకట్టుకొనునట్లు మాట్లాడే తీరుగలవాడు (అపొ. కార్య. 18:27, 28). కొంతమంది సంఘసభ్యులు ఈ ప్రజల్ని "ప్రకృతి సంబంధులైన మనుష్యుల" కంటె ఎక్కువ వారిగా చేయాలని కోరారు. "అపొల్లో ఎవడు? పౌలెవడు? పరిచారకులే గదా. ఒక్కొక్కరికి ప్రభువను గ్రహించిన ప్రకారము వారి ద్వారా మీరు విశ్వసించితిరి" (1 కొరింథీ. 3:5) అని పౌలు చెప్పాడు. ప్రజలు తాము నమ్మే వ్యక్తి దేవుని యొద్ద నుండి కొంత అసాధారణ ప్రేరేపణను కలిగియున్నాడని తలంచడానికి అవకాశమున్నది. కొంతమంది మత నాయకులు ఇటువంటి రకపు ప్రజలతో తమ కడుపు నింపుకుంటారు (2 కొరింథీ. 11:19-21; 12:17, 18).

పౌలు నిజంగానే అసాధారణ ప్రేరేపణతో ఒక వ్యక్తిగా అర్హత పొందాడు; అయినా సరే, అతడు కొరింథులో బోధించినదంతయు పరిశుద్ధాత్మ వలన దేవుని యొద్ద నుండి తనకు కలిగిందనే విషయాన్ని అతడు చాలా స్పష్టంగా చెప్పాడు (1 కొరింథీ. 2:3-5, 10-13). కొరింథీయులకు అతడు క్రీస్తును ప్రకటించాడు. చివరి ప్రక్రియయైన బాప్తిస్మమందు క్రొత్త జన్మ వలన వారు క్రీస్తులోనికి వచ్చారు. వారు "వెలుపటి" వారై యుండిరి కాని ఇప్పుడు వారు క్రీస్తు శరీరము లోపల ఉన్నారు (1 కొరింథీ. 5:12, 13; 12:12-14). వారు "క్రీస్తునందు" ఉండిరి గనుక కృప చేత "నీతియు పరిశుద్ధతయు విమోచనమై"న దేవుని జ్ఞానాన్ని వారు కలిగియుండిరి (1 కొరింథీ. 1:31). కాబట్టి, పౌలు ఈ ప్రశ్నలను సంధించాడు, "క్రీస్తు విభజింపబడి యున్నాడా? పౌలు మీ కొరకు సిలువ వేయబడెనా? పౌలు నామమున మీరు బాప్తిస్మము పొందితిరా?"(1 కొరింథీ. 1:13). ఇవి అలంకారిక ప్రశ్నలు. అంటే వారు కొంచెం ఆలోచిస్తే -జవాబులు తెలుస్తాయి. నేర్చుకోవడానికి ఆలోచించడం అవసరం. నేర్చుకోవడం ఆరోగ్యకరమైన ఆలోచనా విధానానికి అవసరం. ఈ పత్రికలలో పౌలు అలంకారిక ప్రశ్నలను సాహిత్యపరంగా ఉపయోగిస్తాడు. కొరింథీయులు ఏమి చేస్తున్నారో దాని కంటే శ్రేష్టమైనది వారికి తెలుసని పౌలు తలంచాడు. వారు అతనికి సంబంధించి నట్లు ప్రవర్తిస్తున్న తీరు కంటె ఎక్కువగా అతడు వారికి తెలుసని పౌలు తలంచాడు; ప్రతిఫలంగా, అతడు వారి మనస్సాక్షికి విన్నపం చేస్తున్నాడు (2 కొరింథీ. 4:2; 5:11). అతని పట్ల వారెలా నడుచుకుంటున్నారో అనే దానిని వారి మనస్సాక్షి సమ్మతించిందా?

పౌలు తన సాంకేతిక పదాన్ని ఎలా నిర్మించడం ప్రారంభించాడో గమనించండి "అతిశయించు వాడు ప్రభువునందే **అతిశయింపవలెను** అని వ్రాయబడినది" (1 కొరింథీ. 1:31). "అతిశయం" అనే పదాన్ని లేదా అదే అర్థాన్నిచ్చు పదాన్ని అతడు ఉపయోగిస్తాడు. తన వాదనలను ముందుకు తీసుకెళ్లడానికి తన ప్రతికలలో **ఇరవై నాలుగు సార్లు** కంటె ఎక్కువ ఆ పదాన్ని అతడు ఉపయోగించాడు. ఇందువలననే మనం ఆ పదం పట్ల శ్రద్ధ నిలపాలి. ఇది అతని శైలిలో ఒక భాగంగా మారుతుంది. అతడు తరచుగా తన "ఆలోచనా సరళి"ని "అతిశయానికి" కలుపుతాడు.

"క్రీస్తునేడు పసిబిడ్డలైన" అన్యులు సంఘములో అధిగమించుటను గూర్చి అతడు తరువాత ఈ సాంకేతిక పదాన్ని ఉపయోగించాడు. "లోక రీతిని జ్ఞానులైనను, ఘనులైనను, గొప్ప వంశమువారై నను అనేకులు పిలువబడలేదు" (1 కొరింథీ. 1:26). ఇదంతయు సరియైనదే, ఎందుకంటే పౌలు దేవుని రహస్య జ్ఞానాన్ని వారికి బోధించి వారి మహిమ కొరకై చాలా కాలము వరకు అతడు దాని ప్రకారం వారి ముందు జీవించాడు ( 1 కొరింథీ. 2:4, 5, 7, 16; 4:14-16). వారు విగ్రహాలను ఆరాధించిన దేవతారాధికులైనప్పటికినీ, పౌలు లేని సమయంలో సంఘంగా ముందుకు వెళ్లు నిమిత్తం వారికి ఆత్మీయ బహుమానాలు ఇవ్వబడ్డాయి (1 కొరింథీ. 12:1-11). "సహోదరులారా, మీరు బుద్ధి విషయమై పసి పిల్లలు కాక దుష్టత్వము విషయమై శిశువులుగా ఉండుడి; బుద్ధి విషయమై పెద్దవారలై యుండుడి" (1 కొరింథీ. 14:20) అని పౌలు ముందు జాగ్రత్తగా హెచ్చరించాడు. ఈ యౌవన క్రైస్తవులు చెడ్డవారు కాదు కాని వారు ఎదగవలసినవారై యుండిరి. పౌలు వ్రాసిన సమయంలో వారు తమ క్రొత్త తెలివిని, క్రొత్త జ్ఞానాన్ని తమ స్వంత నైపుణ్యతల వలన సంపాదించినట్లుగా వారు తలంచడం కన్పిస్తుంది. 1 కొరింథీ. 4:6-8, 18-21 చదువండి. ఈ వరుసను గమనించండి, "పొందియుండియు పొందనట్టు నీవు **అతిశయింపనేల**?" (7వ.). పరిస్థితిని సంక్షిప్తపరచడానికి మరియు దేవుని జ్ఞానాన్ని గూర్చిన తన వాదనను బలపర్చు కోవడానికి పౌలు "అతిశయం" అనే పదజాలాన్ని క్రింది లేఖనంలో ఉపయోగిస్తున్నాడు:

> *ఎవడును తన్ను తాను మోసపరచుకొనకూడదు. మీలో ఎవడైనను ఈ లోకమందు తాను జ్ఞానినని అనుకొనినయెడల, జ్ఞాని అగునట్టు వెఱ్ఱివాడు కావలెను. ఈ లోక జ్ఞానము దేవుని దృష్టికి వెఱ్ఱితనమే. -జ్ఞానులను వారి కుయుక్తిలో ఆయన పట్టుకొనును; మరియు -జ్ఞానుల యోచనలు వ్యర్థములని ప్రభువునకు తెలియును అని వ్రాయబడి యున్నది.* ***కాబట్టి యెవడును మనుష్యులయందు అతిశయింపకూడదు;*** *1 కొరింథీ. 3:18-21.*

అయ్యో! -మనుష్యులను గూర్చి అతిశయించుటమే విభజనకు కారణం. అలాగే, అనైతిక సభ్యునికి సంఘము ఆశ్రయమిస్తున్నది. అతడ్ని క్రమ శిక్షణలో పెట్టడానికి బదులు, వారు అతిశయ పడుతున్నారు (1 కొరింథీ. 5:6). ఆర్థిక సహాయం మరియు సువార్తను ప్రకటించుట అనే సందర్భంలో పౌలు "అతిశయించుట"ను తనకు అన్వయించుకున్నాడు (1 కొరింథీ. 9:15-17). 1 కొరింథీ పత్రికలోని మిగతా భాగం పలు విధాల అంశాలకు అంకితం కాబడింది.

యేసుక్రీస్తు మృతులలో నుండి తిరిగి లేవలేదని ఎవరో ప్రకటించుచుండిరి (1 కొరింథీ. 15:12). అయినప్పటికిని, నజరేయుడైన యేసును క్రీస్తుగా స్వీకరించని యూదుడు మృతులలో నుండి ఆయన పునరుత్థానమును స్వీకరించలేడు. పౌలు బోధించినదానికి వ్యతిరేకంగా కల్లోలం సృష్టించేది ఎవరో మనం కనుగొనవలసిన అవరస మున్నది. 2వ కొరింథీ పత్రికను చదవటం ద్వారా మనం జవాబును తెలుసుకొనగలము.

పౌలు, తనతో సంఘసభ్యులకున్న సంబంధమును గూర్చి కొంత హెచ్చైన నాటకీయ పరిణామాలలో వారిని ఉంచుచుండగా అతడు మరలా "అతిశయించుట" ను ఉపయోగిస్తున్నాడు. ఈ పత్రికలో అతడు అతిశయపడుటను మంచి విధానంలో తనకు మరియు ఇతరులకు అన్వయిస్తాడు. అలాగే అతడు తెలివి తక్కువ విధానంలో కూడా అతిశయపడుటను తనకు అన్వయించుకుంటాడు, కాని చివరిలో అతిశయించు నిమిత్తం తమ్మును బట్టి తాము సరిచూచు కొను విరోధులపై (antagonist) నేరం మోపుతాడు. 2 కొరింథీ.1:12, 14; 5:12; 7:14; 8:24; 9:2, 4; 2 కొరింథీ. 10:8, 13-17; 11:10, 12, 16, 18, 21, 30; 12:1, 5. అతడు చివరిగా,సువార్తను

ప్రకటించి బోధించువారు తప్పక అతిశయింపవలసింది ఏమిటో వారికి మరియు మనకు చూపించాడు.

> *అందుకు -నా కృప నీకు చాలును, బలహీనతయందు నా శక్తి పరిపూర్ణమగుచున్నదని ఆయన నాతో చెప్పెను. కాగా క్రీస్తు శక్తి నా మీద నిలిచియుండు నిమిత్తము, విశేషముగా నా బలహీనతలయందే బహు సంతోషముగా అతిశయపడుదును. నేనెప్పుడు బల హీనుడనో అప్పుడే బలవంతుడను గనుక క్రీస్తు నిమిత్తము నాకు కలిగిన బలహీన తలలోను నిందలలోను ఇబ్బందులలోను హింసలలోను ఉపద్రవములలోను నేను సంతోషించుచున్నాను.* 2 కొరింథీ. 12: 9, 10.

దొంగ అపొస్తలులు పౌలుకు అపఖ్యాతిని కలుగజేయునట్లు చిన్న విషయాలను పెద్దవిగా చేస్తున్నారు. యేసు దేవుని రాజ్యమును ప్రకటించిన సమయంలో ఆయనకు పరిసయ్యులు ఏమి చేయాలని ప్రయత్నించారో, పౌలు చేస్తున్న పని పట్ల వారు అదే చేయాలని ప్రయత్నిస్తున్నట్లు కనబడుతుంది. యేసు వారి శిష్యులను తీసుకొనెను గనుక ఎలాగైనా సరే తమ శిష్యుల్ని వారు తిరిగి వెనక్కి రప్పించుకోవాలని కోరారు. వారి కుయుక్తి ఏమిటంటే కథానాయకుడికి అపఖ్యాతిని కలుగజేయడమే. గలతీ సంఘాల్లో కూడా అదేవిధమైన పరిస్థితిలో పౌలు వ్యవహరించాడు (గలతీ. 4:17-20). బహుశ, వారు అదే రకపు ప్రజలు. 2వ కొరింథీ పత్రికలో కొన్ని అల్ప విషయాలతో పౌలు వ్యవహరించిన తర్వాత, తెర వెనుక ఉండి పని చేస్తున్న కొంత మంది చెడ్డ ప్రజల్ని అతడు స్పష్టంగా గుర్తించాడు. ఈ దొంగ అపొస్తలులు చివరి నాలుగు అధ్యాయాలలో “మీరు” అని అతడు సంబోధించిన ప్రజల బలహీనతలను ఉపయోగిస్తూ ఉండి యుండవచ్చును. క్రింద ఉన్న పటాన్ని చూడండి.

“మీరు” అని పిలువబడిన ప్రజలు సంఘమే. “మేము” అనే సర్వనామము (pronoun) క్రింద అపొస్తలునిగా పౌలు ఏమి చేసెనో దానిని బలవంతంగా చెప్పుచున్నాడు. “మీరు” అనే గుంపులో “వారు” అనే గుంపును ఒక భాగంగా అతడు పరిగణించడం లేదనేది విశదమవుతుంది. క్రింది పటాన్ని జాగ్రత్తగా పరిగణించడమనేది మన చారిత్రాత్మక విశ్లేషణను పూర్తి చేయునట్లు మనకు తప్పక సహాయపడుతుంది. పౌలుకు మరియు అతని బోధలకు అపఖ్యాతిని కలుగజేయుటకై ప్రభువు సంఘంలోని కొంతమంది వ్యతిరేకులైన ఇతర సభ్యులను ఈ “దొంగ అపొస్తలులు” ఎలా ఉపయోగించగలుగుతున్నారో మనం గ్రహించాల్సిన అవసరత ఉన్నది. మన సాహిత్యపరమైన విశ్లేషణలో, మనం వారిని అసూయపరులైన యూదులుగా గుర్తించగలగవచ్చును. కొంతమంది తమ్మును తాము సంఘసభ్యులుగా తెలుపుకొనిరి కాని పౌలు వారిని అలా దృష్టించలేదు.

మన తర్వాత పాఠంలో ఈ పాఠమునందు మనం చేసిన చారిత్రాత్మక విశ్లేషణను సంక్షిప్తపరచటానికి ప్రయత్నిద్దాం. ఈ పత్రికలను వ్రాయడానికి పౌలును ప్రభావితం చేసిన కొరింథులో నున్న

| మీరు 2 కొరింథీ. 10:1-18 | మేము 2 కొరింథీ. 10:1-18 | వారు (కొంతమంది) 2 కొరింథీ. 10:1-18. |
|---|---|---|
| 1వ. మిమ్మును వేడుకొను చున్నాను. | 1వ. పౌలను నేను. | |
| 2వ. మిమ్మును బతిమాలు కొనుచున్నాను. | | 2వ. శరీర ప్రకారము నడుచు కొనువారమని మమ్మును గూర్చి కొందరు అనే వారి పట్ల పౌలు ధైర్యంగా ఉండాలని తలంచాడు. |
| | 4వ. మా యుద్ధోపకరణములు బలము కలవైయున్నవి. | |
| 6వ. మీరు సంపూర్ణ విధే యతను కనుపరచినప్పుడు. | 6వ. సమస్తమైన అవిధేయ తకు ప్రతిదండన చేయ సిద్ధ పడి యున్నాము. | |
| 7వ. పైపైననే మీరు చూచు చున్నారు. | 7వ. అలాగే మేమును క్రీస్తు వారమని . | 7వ. ఎవడైనను (వారు) తాను క్రీస్తువాడనని నమ్ముకొనిన యెడల. |
| 8వ. మిమ్మును కట్టుటకే. | 8వ. మాకు అనుగ్రహించిన అధికారమును గూర్చి | |
| 9వ. పత్రికల వలన మిమ్మును భయపెట్టవలెనని యున్నట్టు కనబడకుండ. | | |
| | | 10వ. అతని పత్రికలు ఘన మైనవియు బలీయమైన వియునైయున్నవి గాని అతని ప్రసంగము కొరగాని దని యొకడు (వారు) అనును. |
| | | 11వ. పత్రికల ద్వారా మాటలయందెట్టివారమై యున్నామో, యెదుట ఉన్నప్పుడు క్రియలయందు అట్టివారమై యుందుమని అట్లనువాడు (వారు) తలంచు కొనవలెను. |
| | 12వ. వారితో సరిచూచుటకై నను మేము తెగింపజాలము. | 12వ. వారు తమలోనే యొక రిని బట్టి యొకరు ఎన్నిక చేసుకొని యొకరితో నొకరు సరిచూచుకొనుచున్నారు. |
| | 13వ. మేమైతే మేరకు మించి అతిశయపడము గాని దేవుడు మాకు కొలిచి యిచ్చిన మేరకు లోబడి అతిశయించుచున్నాము. | |

| | | |
|---|---|---|
| 14వ. మేము సువార్త ప్రకటించుచు, మీ వరకును వచ్చియుంటిమి. | | |
| 15వ. మీ విశ్వాసము అభివృద్ధియైన కొలది. | 15వ. మా కనుగ్రహింపబడిన మేరలకు లోపలనే సువార్త మరి విశేషముగా వ్యాపింపజే యుచు.<br>16వ. మీ ఆవలి ప్రదేశములలో కూడ సువార్త ప్రకటించునట్లు. | |
| 17వ. ప్రభువు నందే అతిశయింపవలెను. | 18వ. ప్రభువు మెచ్చుకొను వాడే యోగ్యుడు | 18వ. తన్నుతానే మెచ్చు కొను వాడు యోగ్యుడు కాడు. |
| **మీరు 2 కొరింథీ. 11:1-33**<br>1వ. మీరు సహింపవలెనని.<br>2వ. పవిత్రురాలైన కన్యకగా మిమ్మును క్రీస్తుకు సమర్పింపవలెనని. | **మనము 2 కొరింథీ.11:1-33** 1వ. కొంచెమవివేకముగా నేను మాటలాడినను.<br>2వ. దేవాసక్తితో మీ యెడల ఆసక్తి కలిగియున్నాను. మరియు ఒక్కడే పురుషునికి, అనగా క్రీస్తుకు ప్రధానము చేసితిని. | **వారు 2 కొరింథీ. 11:1-33** |
| 3వ. మీ మనస్సులును చెరుపబడి, క్రీస్తు ఎడలనున్న సరళత నుండియు పవిత్రత నుండియు ఎట్లయినను తొలగిపోవునేమో. | 3వ. భయపడుచున్నాను. | |
| 4వ. మరియొక యేసును ప్రకటించినను, లేక మీరు పొందని మరియొక ఆత్మను మీరు పొందినను, మీరు అంగీకరింపని మరియొక సువార్త మీరు అంగీకరించినను. | 5వ. “మిక్కిలి శ్రేష్ఠులైన యీ అపొస్తలులకంటె” (పన్నెండు మంది?) తక్కువవాడను కానని తలంచుకొనుచున్నాను. | 4వ ఏలయనగా వచ్చిన వాడె వడైనను (వారు). |
| 6వ. జ్ఞానమందు నేర్పులేని వాడను కానని మీకు తెలుసు. | 6వ. మేము ఆ జ్ఞానమును కనుపరచియున్నాము. | |

| | | |
|---|---|---|
| 7వ. మీకు ఉచితముగా ప్రకటించి నందున పాపము చేసితినా?<br>8వ. మీకు పరిచర్య చేయు టకై నేనితర సంఘముల వలన జీతము పుచ్చుకొని. | 7వ. మీకు దేవుని సువార్తను ప్రకటించినప్పుడు నాకు జీత మివ్వబడలేదు.<br>8వ. నేను ఇతర సంఘాలను దొంగిలిన వాడనైతిని. | |
| | 9వ. భవిష్యత్తులోను నేను మీకు భారం కాకూడదని తలస్తున్నాను.<br>10వ. వాస్తవానికి, అకయ నా అతిశయాన్ని వింటుంది. | |
| 11వ. మీరు ప్రేమింపబడిన వారు. | 11వ. నేను మిమ్మును ప్రేమించానని దేవునికే తెలుసు.<br>12వ. వారికి కారణము దొరకకుండ కొట్టి వేయుటకు, నేను చేయుచున్న ప్రకారమే ఇక ముందును చేతును. | 12వ. కొంతమంది పౌలు అపొస్తలత్వపు అధికారమునకు సమానులైనందున అతిశయించుచున్నారు. |
| 16వ. నేను అవివేకినని యెవడును తలంచవద్దు, కాని ఒక వేళ తలిస్తే అవివేకినైనట్టుగానే నన్ను చేర్చుకొనుము.<br>19వ. మీరు వివేకులైయుండి అవివేకులను సహించు చున్నారు.<br>20వ. వాస్తవానికి, ఒకడు మిమ్మును వశపరచుకొనినను ముఖము మీద కొట్టినను మీరు సహించుచున్నారు. | 16-29వ. అవివేకిగా పౌలు అతిశయం. | 13-15వ. సాతాను మరియు వాని దొంగ అపొస్తలులును, మోసగాండ్రగు పనివారును క్రీస్తు యొక్క అపొస్తలుల వేషము ధరించుకొనిరి. |
| | 30-33వ. నా బలహీనతలను చూపించే విషయాలను గూర్చి నేను అతిశయపడుదును. | |

| | | |
|---|---|---|
| 2 కొరింథీ. 12 & 13 | 2 కొరింథీ. 12 & 13 | |
| | 1-10వ. నేను అతిశయ పడవలసి వచ్చినది: పౌలు దర్శనాలు, ప్రత్యక్షతలు మరియు "శరీరములో ఒక ముల్లు". | |
| 11వ. మీ చేత మెప్పు పొందవలసినవాడను. | 11వ. నేను ఏమాత్రపువాడను కాకపోయినను "శ్రేష్ఠులైన యీ అపొస్తలుల" (పన్నెండు మంది?) కంటె తక్కువవాడనుకాను. | |
| 12వ. సూచకక్రియలు, అద్భుతములు మహత్కార్యములు మీ మధ్య జరిగెను. | 12వ. గొప్ప ఓరిమితో పౌలు అపొస్తలుల చిహ్నమును కనుపరచెను. | |
| 13-18వ. ప్రకటించువాడు/ బోధకుడుగా ఉండు శ్రమ లేకుండ మీరు సమాన అపొస్తలత్వపు ఆధరణను కలిగియున్నారు.<br><br>19వ. దేవుని దృష్టిలో "క్రీస్తునందు" ప్రియ స్నేహితులు. | 13-19వ. మూడవ పర్యటనలో వస్తుండగా, మిమ్ములను గాని మీ సొత్తును గాని దోచుకో వాలని కోరుట లేదు. మీ ప్రేమను విధేయతను కోరి తల్లిదండ్రుల వలె మీ యొద్దకు వచ్చుచున్నాము. మమ్ములను మేము కాపాడుకోవడానికి కాదు, కాని క్రీస్తులో మిమ్మును నిర్మించడానికే మాట్లాడుచున్నాము. | |
| | 20, 21వ. మన సంబంధమునకు ప్రేమ ఆధారము కాదేమోనని భయముతో వచ్చుట. | |
| 12:20-13:4. దేవుడు కోరుకొనినట్టుగా మీరు ఉండి యుండకపోవచ్చు: కలహములు మరియు ఇతర విరుద్ధ | 2 కొరింథీ. 13:1-4. మీరు నా అపొస్తలత్వమును గూర్చి ఋజువు కోరు చుండగా, మునుపు పాపము చేసిన వారిని గూర్చి మరియు | 2 కొరింథీ. 12 & 13 |

| | | |
|---|---|---|
| సహవాసపు అలవాట్లు. మీరు కోరుకొనినట్లుగా క్రీస్తు అపొస్తలుడైన పౌలు ఉండి యుండకపోవచ్చును. | ఇతరులందరిని గూర్చి ఉన్న సాక్షుల యెదుట సమస్త విషయాలను నేను స్థాపించ డానికి వస్తున్నాను. క్రీస్తు దేవుని శక్తివలన జీవించు చున్నాడు మరియు మీరు ఆయన శక్తిని గూర్చి మా ద్వారా సాక్ష్యమిస్తారు, మాలో కాదు. | |
| 21వ. మునుపు పాపము చేసి తాము జరిగించిన అపవిత్రత జారత్వము పోకిరి చేష్టల నిమిత్తము మారుమనస్సు పొందని అనేకులు. | 2వ. నేను తిరిగి వచ్చు నప్పుడు ముందు పాపము చేసిన వారిని మిగిలిన వారిని నేను కనికరింపను. | |
| 13:5-9. మీరు విశ్వాసమందున్నారో లేదో పరీక్షించుకొనుడి. మీరు విశ్వాసములో ఉన్నవారైతే క్రీస్తు మీ యందు ఉండును; కాబట్టి మీరు సత్యమును జరిగించి సంపూర్ణతను వెదకుతారు. | రెండవ పర్యటనలో హెచ్చరిక ఇవ్వబడింది.<br><br>7-9వ. దేవునికి మేము చేయు ప్రార్థన మీ సంపూర్ణత కొరకే. | |
| 10వ. అపొస్తలత్వపు అధికారము కేవలం మిమ్ములను కట్టడానికే. | 10వ. నా అధికారాన్ని కాఠిన్య ముగా ఉపయోగించనవ సరము లేదని చెప్పుటయే ఈ పత్రికకు కారణం. | |

పరిస్థితులను గూర్చి మనం ఒక్కసారి ఊహిస్తే, పరిస్థితికి అతడు చెప్పిన దానిని మనం గ్రహించ కోరతాము. ఇది మన సాహిత్యపరమైన విశ్లేషణగా ఉంటుంది.

## చర్చ కోసం ప్రశ్నలు

1. ఒకరిపై ఆధారపడే బైబిలు పాఠకులుగా మిగిలిపోవడంలో ఉన్న కొన్ని ప్రమాదాలు ఏమిటి?
2. బలహీన మనస్సాక్షిని వివరించండి.
3. చారిత్రాత్మక విశ్లేషణ ఉద్దేశమేమిటి?
4. మనం ఒక లేఖనం యొక్క అర్థాన్ని చూడటానికి ముందు ఈ నైపుణ్యాన్ని వాడ టంలో ఉన్న ప్రమాదాలు ఏమిటి?
5. కొరింథు సంఘంలో ఉన్న విభజనను గూర్చి క్లోయె ఇంటివారు పౌలుకు తెలియ పరచిన తర్వాత అపొస్తలుడైన పౌలు స్థితిని గూర్చి క్లిష్టమైనది (critical) ఏమిటి?
6. క్రైస్తవుల విశ్వాసానికి ప్రాముఖ్యమైన కొరింథీ పత్రికల వంటి పత్రికలలో దేవుడు పొందుపర్చింది ఏమిటి?
7. సంఘంలో ఉన్న విభజన సమస్య ఎన్నడూ ఆగనిదై ఎందుకుంటుంది?
8. మనం విభజనను స్వీకరించాలా లేక మన స్వంత బైబిలు అభ్యాసాల నుండి వ్యక్తిగతంగా సవాలు విసరాలా?
9. కొరింథీ పత్రికలు ఏ భావంలో కథలవలె చదవబడాల్సిన అవసరం ఉంది.
10. “సాంకేతిక పదము”గా పిలువబడునట్లుగా పౌలు అభివృద్ధి చేసిన పదం ఏమిటి? ఇలాంటి పదం యొక్క విలువ ఏమిటి?
11. కొరింథీ సంఘంలో ఉన్న నాలుగు విభజనలకు కారణమైన ఆధారమును వివరించండి.
12. “పొందియుండియు పొందనట్లు నీవు అతిశయింపనేల” అని పౌలు అడిగినప్పుడు అతడు దేనిని గూర్చి మాట్లాడుచున్నాడు?
13. 2వ కొరింథులో ఉన్న హెచ్చైన నాటకీయ పరిణామం ఏమైయుండెను?
14. 2వ కొరింథీ పత్రిక యొక్క చివరి నాలుగు అధ్యాయాల “మీరు, మేము, వారు” అనే విభాగం మన చారిత్రాత్మక విశ్లేషణకు ఎలా సహకరిస్తుంది?
15. అబద్ధ ప్రవక్తలు పని చేసే సాధ్యమగు తీరును వివరించండి.
16. మనం సాహిత్యపరమైన విశ్లేషణను చేయాల్సిన అవసరం ఏమిటి?